Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 34] AMARAVATI, WEDNESDAY, DECEMBER 2, 2017.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 2nd December, 2017.

### L. A. BILL No. 34 of 2017

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF APPOINTMENTS TO PUBLIC SERVICES AND RATIONALISATION OF STAFF PATTERN AND PAY STRUCTURE) ACT, 1994.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth Year of the Republic of India as follows:-

Short title and commencement

1.(1) This Act may be called the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Act, 2017.

(2) It shall come into force with immediate effect.

Amendment of Section 4, Act No. 2 of 1994

2. In the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Act, 1994, in section 4, in sub-section (2) after clause (e) the following clause shall be added, namely;

" (f) to any appointment to be made in compliance with the decision of Council of Ministers vide resolution CR No.459-2/ 2017, dated the 1st November, 2017".

J.No. 89/17

## STATEMENT OF OBJECTS AND REASONS

Sri Kidambi Srikanth won the 4 (four) super series Titles i.e., Indonesian Open, Australian Open, Denmark Open and French Open in badminton (Men's) in one year. The First Indian and only the fourth player in the World to do so.

Therefore, the Council of Ministers resolved, vide Resolution C.R.No.429-2/2017, dated the 1st November, 2017 to provide employment to him in a post in Group-I Services (Deputy Collector) of the State in appreciation of outstanding performance.

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Act, 1994 prohibits recruitment in any Public Service to any post except in the manner specified in clauses (a) to (C) of sub-section (1) of section 4 i.e., selection by Public Service Commission, Selection Committee or Employment Exchange.

For the purpose of giving effect to the above Council Resolution, Government have decided to amend section 4 of the above Act of 2 of 1994 suitably.

The Bill seeks to give effect to the above decision.

**YANAMALA RAMAKRISHNUDU,**
Minister for Finance & Planning,
Commercial Taxes, Legislative Affairs.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 2017, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**YANAMALA RAMAKRISHNUDU,**
Minister for Finance & Planning,
Commercial Taxes, Legislative Affairs.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, డిసెంబరు 2వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2017 లోని 34వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) చట్టం, 1994ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరువది ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధంగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) (రెండవ సవరణ) చట్టం, 2017 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది వెంటనే అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) చట్టము, 1994లోని 4వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఇ) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా:- 4వ పరిచ్ఛేదమునకు సవరణ 1994లోని 2వ చట్టం.

"(ఎఫ్) 2017, నవంబర్ 1వ తేదీ గల నెం.459-2/2017 సి.ఆర్. తీర్మానము ననుసరించి మంత్రిమండలి నిర్ణయమును పాటిస్తూ చేయబడునట్టి ఏదేని నియామకమునకు.".

## ఉద్దేశాలు - కారణాలు

శ్రీ కిదాంబి శ్రీకాంత్ బ్యాట్‌మింటన్ (పురుషుల)లో ఒక సంవత్సరంలో నాలుగు (4) సూపర్ సిరీస్ టైటిల్స్‌ను గెలుచుకున్నారు. అవేవనగా: ఇండోనేషియన్ ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్, డెన్‌మార్క్ ఓపెన్ మరియు ఫ్రెంచి ఓపెన్, ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడు ఇతనే మరియు ప్రపంచ చరిత్రలో నాల్గవ క్రీడాకారుడుగా రాణించాడు.

అందుచేత, ఆయన కనపరచిన ఉత్కృష్ట ప్రతిభను ప్రశంసిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ గ్రూపు-I సర్వీసులలో (డిప్యూటీ కలెక్టరు) పదవిలో ఆయనకు ఉద్యోగం కల్పించాలని, 2017, నవంబరు 1వ తేదీ గల నెం:429-2/2017 సి.ఆర్. తీర్మానము ద్వారా మంత్రిమండలి తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) చట్టము, 1994 యొక్క 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1)లోని (ఎ) నుండి (సి) వరకు గల ఖండములలో నిర్దిష్టపరచబడిన రీతిలో అంటే, పబ్లిక్ సర్వీసు కమీషను, సెలక్షను కమిటీ లేదా ఉపాధికల్పనా కేంద్రాల ద్వారా ఎంపిక చేయడం తప్ప, ఏదేని ప్రభుత్వ సర్వీసులో ఏదేని పదవికి నియామకమును నిషేధిస్తున్నది.

పై మండలి తీర్మానమును అమలుచేయు నిమిత్తం పై 1994 లోని 2వ చట్టం యొక్క 4వ పరిచ్ఛేదమును తగు విధంగా సవరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లుపై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

యనమల రామకృష్ణుడు
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల మరియు
శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) (రెండవ సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

యనమల రామకృష్ణుడు
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల మరియు
శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati